విషయము నెం. : 247 

ఠి.క.నెం.2083/92-జి3,

విషయము :- నగరాభివృద్ధి సంస్థ - ప్రణాళికా విభాగం - టౌన్ సర్వే నెం.653 - అల్లిపురం వార్డు, ప్లాటు నెం.92 - ఎల్.పి.నెం.91/50 ద్వారకా-నగర్, విశాఖపట్నం - భూ ఉపయోగ మార్పు - డాక్టర్ ఏ. దయాసాగర్ గారి యొక్క స్థల ఉపయోగ మార్పు - అనుమతి కోరడమైనది.

--

ఎజెండా నోటు :

కమీషనరు, నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారు డాక్టర్ ఏ. దయాసాగర్‌కు చెందిన భూ ఉపయోగ మార్పును అనగా ప్లాటు నెం.92, టౌన్ సర్వే నెం.653, అల్లిపురం గ్రామము, ద్వారకానగర్‌కు చెందిన భూములను నివాసయోగ్యం నుండి సంస్థాపరమైన ఉపయోగం కొరకు మార్పునకు సంబంధిత ప్రతిపాదనలును నగరాభివృద్ధి సంస్థకు పంపియున్నారు.

పైన తెలిపిన ప్రతిపాదనలు పరిశీలించి, ఈ దిగువ పొందుపరచడమైనది.

1. యిదివరలో నగరపాలక సంస్థ, విశాఖపట్నం, పైన తెలిపిన స్థలములో నర్సింగు హోము నకు అనుమతిని యిచ్చి యున్నారు.

2. సంబంధిత స్థలం 40 అడుగుల రోడ్డునకు ఆనుకొని యున్నది.

దాని చుట్టు ప్రక్కల భూములన్నియు, ఆఫీసు బిల్డింగులు, మరియు వ్యాపార సంస్థల సముదాయములతో నిండుకొని యున్నవి.

జోనింగు రెగ్యులేషన్లు ప్రకారం, నివాస యోగ్యమునకు సంబంధించినంతవరకు ఆ నర్సింగు హోము యొక్క ఫ్లోరు ఏరియా 300 చ.మీ.లకు మించరాదు. గాని ఈ విషయములో 300 చ.మీ.లకు ఫ్లోరు ఏరియా పెరిగి మరియు నిబంధనలకు వ్యతిరేకముగా యున్నది.

కావున సంబంధిత ప్రతిపాదనలు డాక్టర్ దయాసాగర్‌కు చెందిన ప్రతిపాదనలు అనగా నివాసయోగ్యం నుండి సంస్థాపరమైన ఉపయోగమునకు, శ్రీ ప్లాటు నెం.92, సర్వే నెం.653 అల్లిపురం వార్డు, ద్వారకానగర్, విశాఖపట్నంకి మార్పుటకు అనుమతిని ఈ దిగువ విధించిన షరతులతో అనుమతిని కోరడమైనది.

జోనింగు రెగ్యులేషన్సు ప్రకారం నిబంధనల మేర సెట్‌బేకు పరిగణిస్తూ, పార్కింగు మరియు సంస్థాపరమైన ఉపయోగమునకు కావలసిన విధముగా ఆదేశించడమైనది.

యిందు విషయమై నగరాభివృద్ధి సంస్థ అనుమతి కోరడమైనది.

SUBJECT NO.247

Approved subject to the condition that Party will not request for any set-back relaxation.